www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



అల్లాపురంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్ టేకుల మంజుల

యాదాద్రి భువనగిరి | మంగళవారం 23, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 212 | పేజీలు: 08 | వెల: 5/-

## ఆంధ్రోళ్లకు అమ్ముడు పోయింది

# బీఆర్ఎస్ వాళ్లే!



- నీళ్లు - కాంట్రాక్టర్లు అన్ని అంధ్రోళ్ళకే అమ్మారు
- పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు?
- హరీష్‌ది మోరా? నోరా?
- హరీష్ రావు అతి తెలివితేటలు
- 90 శాతం పనులు పూర్తి అయితే ఒక్క ఎకరాకు నీళ్లు ఎందుకు ఇయ్యలేదు?
- కేసీఆర్, హరీష్ రావు కుట్రతో ఏపీకి నీళ్లు అప్పగించారు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిట్ చాట్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): హరీష్ రావు గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అబద్ధాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. అంధ్రోళ్లకు అమ్ముడు పోయింది బీఆర్ఎస్ వాళ్ళు. నీళ్లు- కాంట్రాక్టర్లు అన్ని అంధ్రోళ్ళకే అమ్మారు. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కాళేశ్వరం కట్టారు. రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలి పోయింది. కాళేశ్వరం నుంచి ఐదేళ్లలో 70 టీఎంసీ మాత్రమే నీళ్లను ఉపయోగించారు. హరీష్ రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జల్లాల విషయంలో 2014 నుంచి 2020 వరకు అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ సంతకాలు పెట్టారు. పాలమూరు, డిండి, SLBC కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? కేసీఆర్, హరీష్‌రావు బరితెగించి మాట్లాడుతు న్నారు. కేసీఆర్ అప్పులు తీర్చడానికి ఏడాదికి వేల 20వేల కోట్లు కడుతున్నాము. కాళేశ్వరం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. సిగ్గులేకుండా కేసీఆర్, హరీష్ రావు వ్యాఖ్యలు ఉన్నాయి. 45 టీఎంసీ లేఖ కొత్తది కాదు. గత బీఆర్ఎస్ ఒప్పందాన్నే లేఖ రాసాను. 90 టీఎంసి లను గతంలో కేసీఆరే డివైడ్ చేసి 45టీఎంసీ లుగా చేశారు. పాలమూరుకు ఇప్పటికీ పూర్తిగా పర్యావరణం అనుమతులు రాలేదు. పదేళ్ళ పాటు పాలమూరు పూర్తి చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసింది కేసీఆర్. 90 శాతం పనులు పూర్తి అయితే, ఒక్క ఎకరాకు నీళ్లు ఎందుకు ఇయ్యలేదు పాలమూరు మాత్రమే కాదు అన్ని ప్రాజెక్టులు తిరిగేందుకు మేము సిద్ధమే.

ముందు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. 2020 KRMB మీటింగ్‌లో 45 టీఎంసీ తెలంగాణకు సరిపోతాయని కేసీఆర్ ఒప్పుకు న్నారు. కేసీఆర్ మాట్లాడితే కాంట్రాక్టర్ లు అంటున్నాడు. మొత్తం లెక్కలు తీస్తే అసలు విషయం తెలుస్తుంది. కేసీఆర్ 34శాతం కావాలని అంటే, మేము వచ్చాక 70శాతం వాటా కావాలని లేఖ రాసాము. కేసీఆర్, హరీష్ రావు ద్రోహం, కుట్రతో ఏపీకి నీళ్లు అప్పగించారు. కేసీఆర్, హరీష్ రావు తీస్మార్ ఖాన్‌లు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌లో ఏపీతో కుమ్మక్కై రోజుకు 3టీఎంసీ అప్పగించారు. హరీష్ రావుకు నోరు ఎలా వస్తోంది అబద్దాలు మాట్లాడటానికి? రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆపించాము. నేను అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పాలి? పాలమూరు ఎందుకు పూర్తి చేయలేదు? కాంట్రాక్టర్ల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి అపెక్స్‌లో తక్కువ వాటాకు ఒప్పుకున్నారు. నల్గొండ జిల్లాకు అన్యాయం చేసేందుకు కేసీఆర్ డిండికి అనుమతి ఇవ్వలేదు.



## ఉప సర్పంచ్‌గా.. ఉదయం ప్రమాణ స్వీకారం..

# సాయంత్రం రాజీనామా..

**యాదాద్రి జిల్లా బండకొత్తపల్లిలో చర్చనీయాంశంగా మారిన పరిణామం**

మోత్కూరు:(గుండాల),డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ పదవికి సంబంధించిన ఊహించని పరిణామం చోటుచేసుకుంది. ఉపసర్పంచ్ పదవికి ప్రమాణ స్వీకారం రోజునే రుస్తాపురం చంద్రు తన పదవికి రాజీనామా చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... సోమవారంనాడు గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఉపసర్పంచ్‌గా ఎన్నికైన రుస్తాపురం చంద్రు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే,చంద్రు ఉదయం ప్రమాణ స్వీకారం చేసి సాయంత్రం తన ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేస్తూ ఎంపీడీవోకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు.తనపై ఎవరి ఒత్తిడి లేదని, పూర్తిగా వ్యక్తిగత కారణాల వల్లనే రాజీనామా చేస్తున్నానని తాను పేర్కొన్నట్లు ఎంపీడీవో విలేకరులకు తెలిపారు. ఈ సంఘటన రాజకీయ వర్గాలలోనే కాకుండా గ్రామస్థుల మధ్య కూడా విస్తృత చర్చకు దారి తీసింది. ఈ బండ కొత్తపల్లి గ్రామంలో మొత్తం 10 వార్డులకు గాను 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించగా, సర్పంచ్ పదవిని కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైవసం చేసుకున్నారు. 5 రోజుల క్రితమే సర్పంచ్ , ఉప ఎన్నిక పూర్తయినప్పటికీ, అధికారికంగా ఈరోజు ప్రమాణ స్వీకారం జరగగా, అదే రోజున ఉపసర్పంచ్ రాజీనామా చేయడం అనేక అనుమానాలకు తావిచ్చింది.ఈ పరిణామాలతో గ్రామంలో మళ్లీ ఉపసర్పంచ్ ఎన్నిక జరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. ఎన్నికల కమీషన్ నుంచి షెడ్యూల్ వెలువడిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

## సంక్షేమ శాఖలలో స్కాలర్ షిప్ బకాయిలు

# రూ.365.75 కోట్లు విడుదల

- గత ప్రభుత్వం కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు అన్ని ఒకేసారి విడుదల
- విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రజా ప్రభుత్వం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్,డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): సంక్షేమ శాఖలలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు అన్ని ఒకేసారి విడుదల చేయాలని ఉప ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసు కున్నారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లుల బకా యిలు క్లియర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులకు ప్రయోజనం కలిగేలా ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుం దని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. విద్య విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఆయన స్పష్టం చేశారు. కేవలం విద్యతోనే సమాజంలో సమూల మార్పులు వస్తాయని అన్నారు. బకాయిలకు విషయానికి వస్తే.. బీసీ, ఎస్సీ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన రూ.365.75 కోట్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సోమవారం సాయంత్రం ఆర్థక శాఖ అధికారుల విడుదల చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజాభవన్ లో ఆర్థిక, సంక్షేమ శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్ట విక్రమార్క సమీక్షా సమీవేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖకు సంబంధించిన రూ.21.62 కోట్లు, ఎస్సీ సంక్షేమ శాఖకు సంబంధించి రూ.191.63 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి రూ.152.59 కోట్లు విడుదలయ్యాయి. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్.. మీలాగా

# మేం గాల్లో మేడలు కట్టం

- మీ మాటలు దయ్యాలు వేదాలు వల్లించడమే 'వరంగల్ టెక్స్ టైల్ పార్క్' మీద పేటెంట్ మీదా?
- మీ హయాంలో పెట్టుబడులు పెట్టాలన్నా మీ 'కుటుంబం' అనుమతి తప్పనిసరి
- మేము ఆ 'గేట్ పాస్' కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాం
- కేసీఆర్ వ్యాఖ్యలపై మంత్రిశ్రీధర్ బాబు ఫైర్

హైదరాబాద్,డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): కేసీఆర్ గారూ.. మీది 'హైప్' క్రియేట్ చేసే వర్కింగ్ కల్చర్... మాది 'హోప్' క్రియేట్ చేసే వర్కింగ్ కల్చర్. కేసీఆర్ గారూ... మీ హయాంలో చేసింది తక్కువ, చెప్పుకుంది ఎక్కువ. మా హయాంలో చేసేది ఎక్కువ, చెప్పుకునేది తక్కువ. మీలాగా మాకు 'గాల్లో మేడలు' కట్టడం రాదు. అరచేతిలో స్వర్గం చూపించడం అసలే రాదు. 'అబద్ధాల గురించి మీరు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.'రాష్ట్రానికి పరిశ్రమలు రావొద్దు... పెట్టుబడులు రావొద్దు. ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావొద్దు. ఇదే బీఆర్ఎస్ పాలసీ. అందుకే... రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకున్న దిగ్గజ కంపెనీలను కించపర్చడం మంచిది కాదు. ఒక సీనియర్ నాయకుడిగా మీకిది తగదు.

కేసీఆర్ గారూ.... మీ హయాంలో ఏ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలన్నా మీ 'కుటుంబం' అనుమతి తప్పనిసరి. అవునా... కాదా...? మేము ఆ 'గేట్ పాస్' కల్చర్ కు ఫుల్ స్టాప్ పెట్టాం. అందుకే... ఈరోజు గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్స్ కు తెలంగాణ బై ఛాయిస్ కాదు... బై డెస్టినేషన్‌గా మారింది. అందుకే ఇవాళ పరిశ్రమలు తెలంగాణకు క్యూ కడుతున్నాయి. కేసీఆర్ గారూ.. ఎక్కడో ఉండి పాలన సాగించిన మీకు.... జాతీయ, అంతర్జాతీయ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు చేసుకోవడం 'హైప్' లాగే కనిపిస్తుంది. ఇది హైప్ కాదు... ఈ రాష్ట్రం కోసం... భావితరాల భవిష్యత్తు కోసం మా ప్రభుత్వం క్రియేట్ చేస్తున్న 'హోప్'. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో మేం చేసుకున్న రూ.5.75 లక్షల కోట్ల ఎంవోయూలు అబద్ధమైతే .... జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులు, వ్యాపార దిగ్గజాలు కూడా గ్లోబల్ సమ్మిట్ కు రావడం అబద్ధమా..?

కేసీఆర్‌గారు. మీ హయాంలోనూ అనేక ఎంవోయూలు జరిగాయి. కానీ... అన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టాయా..? ఒక్కో ఎంవోయూ గ్రౌండింగ్ అయ్యేందుకు చాలా సమయం పడుతుంది. అది తెలిసి కూడా రెండేళ్లలో రూ.3.4 లక్షల పెట్టుబడులు



తీసుకొచ్చిన మాపై విమర్శలు చేయడం సరికాదు. ప్రతి ఎంవోయూను గ్రౌండింగ్ చేసే మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'కి శ్రీకారం చుట్టాం. కానీ... మీరు మాత్రం 'రియల్ ఎస్టేట్' కోసమే అంటూ తప్పుడు ప్రచారం చేయడం తగదు. మేం రాష్ట్రంలో పెట్టబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారికి అవసరాలకు అనుగుణంగా అన్ని ఒకే చోట ఉండాలనే గొప్ప సంకల్పంతో ఫ్యూచర్ సిటీ ప్రణాళికలు రూపొందించాం. మీ హయాంలో ఓ అధికారి మంచి పాలసీని రూపొందించారని చెప్పారు.. బాగుంది. కానీ ఆ పాలసీలో ఉన్న నిబంధనలను మీరు అమలు చేశారా..? ఉత్తమ ఆఫీసర్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, సెక్రటేరియట్‌కే వెళ్లకుండా పాలన సాగించిన చరిత్ర మీది. ఇవాళ అధికారులకు స్వేచ్ఛనిచ్చి రాష్ట్రాభివృద్ధిలో వాళ్లను భాగస్వామ్యం చేస్తోంది మేం.

'వరంగల్ టెక్స్ టైల్ పార్క్' మీద పేటెంట్ మీదా? మరి మీ హయాంలో ఎందుకు పూర్తి చేయలేదు? ఒక ప్రణాళికా ప్రకారం మేం అసంపూర్తిగా మిగిలిపోయిన పార్క్ ను పూర్తి చేశాం. అక్కడికి దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చాం.



గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధుల కరదీపికను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . హాజరైన మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్ డైరక్టర్ సృజన, ఉన్నతాధికారులు





హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి వీడ్కోలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు.



## ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా

# పోలీస్ గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**సోమవారం గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించి ఎస్పీ**

నల్లగొండ, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదుల పై వేగంగా స్పందించి, పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను

# వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

నల్లగొండ, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ.లు, ఎ. ఈ. ఆర్. ఓ. లతో హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి రావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్ ల గుర్తింపు చేపట్టాలని, ఫారం - 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026 లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, స్పెషల్ ఈఆర్వో వెంకటేశ్వర్లు, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, కనగల్ తాసిల్దార్ పద్మ ,తిప్పర్తి తహసిల్దార్ రామకృష్ణ,తదితరులు హాజరయ్యారు.






www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

**అనారోగ్య కారణం చేత మరణించిన పోలీసు కుటుంబానికి చేయూత చెక్కు అందజేత.**

**పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): కొండమల్లెపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ అనారోగ్య కారణం చేత మృతి చెందిన ఎస్.ఐ సీత్యా నాయక్ సతీమణి దాస్లీ బాయి కి చేయూత ద్వారా రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా ఎస్పీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ధి సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని అన్నారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, కుటుంభం సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గట్టుప్పల గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన నామని జగన్నాధం

గట్టుప్పల, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): గట్టుప్పల గ్రామ సర్పంచ్ గా మూడోసారి నామని జగన్నాధం ప్రమాణస్వీకారం చేసి. బాధ్యతలు స్వీకరించారు.సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వద్ద నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నామని జగన్నాధం ఉప సర్పంచ్ నూతన పాలకవర్గంతో స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ రాములు ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తనాని



ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సబ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తహశీల్దార్ రాములు పంచాయతీ సెక్రెటరీ షఫి నూతన పాలకవర్గ సభ్యులు అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన లింగాల అశోక్ గౌడ్

అడ్డగూడూర్, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు మండలంలోని అజింపేట గ్రామానికి చెందిన బోడ రఘుపతి గారు అనారోగ్యంతో మరణించారు. వారి మృతిదేహానికి



పూలమాలలు వేసి, నివాళులుర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు ఆ నిరుపేద కుటుంబానికి 5500/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన అడ్డగుడూర్ బీఆర్ఎస్ మండల పార్టీ యువజన అధ్యక్షులు లింగాల అశోక్ గౌడ్ వారితో పాటు అజింపేట గ్రామ 6వ వార్డ్ మెంబెర్ మంద నరేష్ గారు, 7వ వార్డ్ మెంబెర్ ఇటికాల దినేష్ గారు, మాజీ ఎంపీటీసీ బట్ట చిన్న వెంకటయ్య గారు, మిలిట్రీ సత్తయ్య గారు, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఈటికాల శ్రీను గారు, అంజయ్య గారు, తదితరులు పాల్గొన్నారు.

# చందేపల్లి గ్రామ సర్పంచ్‌గా బొట్ల నగేష్ బాధ్యతల స్వీకరణ

**నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం**

మోటకొండూరు, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అనీ చందేపల్లి గ్రామ సర్పంచ్ బోట్ల నాగేష్ అన్నారు



.సోమవారం వారు ఉప సర్పంచ్ తమ నూతన పాలకవర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయం గా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు,యువత, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు : ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య

**మోటకొండూరు సర్పంచ్‌గా భుమండ్ల జయమ్మ శ్రీనివాస్ ప్రమాణస్వీకారం**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఐలయ్య**

మోటకొండూరు, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని ఎన్నికల తరువాత గ్రామ అభివృద్దే ధ్యేయం అని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ సర్పంచ్ ప్రమాణ స్వీకారం కార్యక్రంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి పరచాలని సూచించారు. సర్పంచ్ భూమాండ్ల జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ

అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అనీ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయం గా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపిడివో,



ఎమ్మార్వో,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ ని రఘునాథరాజు, గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు,యువత,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే... ఊరి బాధ్యత...

# నేడు ప్రమాణస్వీకారం

**నా ఆశయాలను నిలబెట్టుకుంటా - గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**నూతన గ్రామ వార్డు మెంబర్**

చౌటుప్పల్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): సాధారణంగా యువతి యువకులు డిగ్రీ పూర్తి చేయగానే ఉన్నత చదువుల కోసమే లేదా ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తారు. కానీ ఓ యువకుడు 21 సంవత్సరాల అతి చిన్న వయసులోనే గ్రామంలోని సమస్యలను పరిష్కరించి అభివృధి బాటలో నడిపించాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఊరి వార్డు మెంబర్ బరిలో నిలిచి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యాడు.



మండలంలోని అతి చిన్న వయసుగల ఏకగ్రీవ వార్డు మెంబర్ గా రికార్డు సృష్టించి నేడు ప్రమాణ స్వీకారం చేశాడు.

నమ్మశక్యంగా లేదా.. ఇది నిజం.. ఇంతకు ఎక్కడో అనుకుంటున్నారా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని ఎనగండి-దుబ్బగుండ్ల తండ గ్రామ పంచాయతీలో 8వ వార్డు జనరల్ రావడంతో గ్రామానికి చెందిన పానుగోతు జగన్ నాయక్ హైదరాబాదులో ప్రైవేటు ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తు తన ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఆ గ్రామ వార్డు మెంబర్ ఏకగ్రీవంగా గెలిచాడు. చిన్నప్పటి నుంచి గ్రామానికి సరైన సదుపాయాలు లేక ప్రజల అవస్థలు పడటం గమనించాడు. ఎలాగైనా గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని కంకణం కట్టుకున్నాడు. 2018 నుంచి కాంగ్రెస్ పార్టీ లో చురుకుగా పాల్గొంటూ. 2022 నుండి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నాడు అధికార BRS పార్టీ పై పోరాడుతూ.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిషలు కృషి చేశాడు. ఇదే సమయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు రావడంతో తన ఆశయాలను నిలబెట్టుకోవడం కోసం ఉన్న ఊరు రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో వార్డు మెంబర్ ఏకగ్రీవంగా గెలిచాడు..

**గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా..: వార్డు మెంబర్ పానుగోతు జగన్ నాయక్**

గ్రామంలో ప్రధానమైన డ్రైనేజ్ సమస్యను పరిష్కరిస్తానని..మరియు ఉన్న చిన్న చిన్న సమస్యలను పరికరిస్తాని అలాగే సర్పంచ్ , ఉప సర్పంచ్ మరియు పాలకవర్గం అధికారుల సహకారంతో పరిష్కరిస్తానని తెలిపారు. నన్ను ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ,సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి ఉమ్మి చేయకుండా వార్డు మరియు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అందుకు అందరూ సహకరించాలని కోరారు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**-మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి**

నాంపల్లి డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన పచ్చిపాల నర్సమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ వర్యులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల కొరకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నర్సమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సానుభూతి వ్యక్తపరచి ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఆయన వెంట మాజీ MPTC బెక్కం రమేష్ ,మాజీ ఉప్ప సర్పంచ్ ఆవుల వెంకటయ్య , మారగొని యాదయ్య, దశరథ్ రెడ్డి, గడ్డి పుల్లయ్య , ఆవుల శ్రీశైలం,



కడారి శ్రీను,మంటిపల్లి అంజయ్య, అనేపాక ఈదయ్య, దుబ్బ కృష్ణయ్య, జంగిటి లింగయ్య, జంగిటి వెంకటయ్య, , జంగిటి సైదయ్య, తవిటి యాదయ్య, దుబ్బ జనార్ధన్,వార్డు సభ్యులు, నల్లపు నాగరాజు, మారగోని గంగయ్య, దుబ్బ సతీష్ , బుషిపాక డిల్లీ, మరియు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# వెల్మకన్నే గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన రావుల స్వప్న రమేష్

**గ్రామ అభివృద్దే తమ లక్ష్యం**

గట్టుప్పల, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): వెల్మకన్నే గ్రామ సర్పంచ్‌గా రావుల స్వప్న రమేష్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచ్ ఉప సర్పంచ్ నూతన పాలకవర్గంతో డిప్యూటీ తహశీల్దార్ సుకన్య ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ రావుల స్వప్న రమేష్ మాట్లాడుతూ వెల్మకన్నే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్థానాని తెలిపారు.సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందేలా కృషి చేస్తానని



తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ,డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి నిర్లక్ష్యం లేకుండా ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు.

ఈ సోమవారం ప్రజావాణిలో (53 ) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 26, తక్కిన 27 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. అంతకుముందు




జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,చండూరు ఆర్డీవో శ్రీదేవి ,తదితరులు పాల్గొన్నారు.



ధర్మాజీగూడెంలో ప్రమాణ స్వీకారం చేస్తున్న జువ్వి నరసింహ మరియు పాలకవర్గం..

# చౌటుప్పల్ మండలం వ్యాప్తంగా కొలువుదీరిన సర్పంచులు

చౌటుప్పల్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో సోమవారం ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులను, వార్డు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. చాలా రోజుల తర్వాత గ్రామ పంచాయతీలకు సర్పంచ్లు రావడంతో నూతన కళ ఏర్పడింది. గెలుపొందిన సర్పంచులను నాయకులు అభిమానులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



# చిన్న కొండూరు గ్రామ నూతన పాలకవర్గానికి సన్మానం

**ఎరుకల రాందాస్ గౌడ్ శ్రీ రామలింగేశ్వర దేవాలయ కమిటీ అధ్యక్షులు**

చౌటుప్పల్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు ఎరుకల రామదాసు గౌడ్ ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది. ఎరుకల రాందాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం కు మీ సహాయ సహకారాలు అందించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, వార్డ్ మెంబర్స్, శ్రీ రామలింగేశ్వర



పీపుల్ పవర్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్



చిన్న కొండూరులో సర్పంచ్ని సన్మానిస్తున్న గ్రామ ప్రజలు

స్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి దోర్నాల నరేష్, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు మహిళలు యువకులు దేవాలయ కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ క్యాంపు కార్యాలయంలో కంటి పరీక్షల రివ్యూ క్యాంప్

**కంటి శుక్లాల ఆపరేషన్‌కి ఎంపికైన 9మంది పేషెంట్లు**

చౌటుప్పల్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): నవంబర్ 2 న, చౌటుప్పల్ పట్టణం లోని లక్కారం సైన్ జాన్ పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 128 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు...

కంటి ఆపరేషన్లు చేయించు కున్న వ్యక్తుల కంటి పనితీరును పరిశీలించడానికి సోమవారం చౌటుప్పల్ లోని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో డాక్టర్లు రివ్యూ క్యాంప్ నిర్వ హించారు. ఈ రివ్యూ క్యాంపులో 53 మంది కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారి కంటి పనితీరును డాక్టర్లు పరిశీలించి తగు సూచనలు చేశారు... రివ్యూ క్యాంపు నిర్వహిస్తున్నారన్న





విషయం తెలుసుకొని మరికొంతమంది కంటి పరీక్షలు చేయించుకోవడానికి క్యాంపు కార్యాలయానికి రావడంతో, వారికి కంటి పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు వారిలో 9 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ కి తరలించారు.






## అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేయను

**కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**

సికింద్రాబాద్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని లలిత నగర్ లో నూతనంగా నిర్మించిన వాటర్ లైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**- రామినేని వెంకటేశ్వర్లు**



సికింద్రాబాద్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
గ్రామ ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చే విధంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొంది నేడు పదవి బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు, పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... ప్రజల నమ్మకంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.

## నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి పెంపొందించేందుకు గణిత భావనలపై వివిధ పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరిస్తూ, భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాసన్ రామానుజన్ జీవితం, ఆయన చేసిన సేవల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పి. యాదమ్మ, ఎస్. లక్ష్మి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. గణిత దినోత్సవం విద్యార్థులకు విజ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## మానసిక శ్రేయస్సును పెంపొందించుకోవాలి

**- వ్యక్తిత్వ వికాస నిపుణులు**

ఎల్‌బి నగర్, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):
అధ్యాపకులు, విద్యార్థులు తమ మానసిక శ్రేయస్సును పెంపొందించుకోవడంతో పాటు ఒత్తిడి నిర్వహణ లక్ష్యనిర్దేశం కోసం అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని అమృత సంకల్ప్ క్లినిక్ ప్రఖ్యాత మనస్తత్వవేత్తలు డాక్టర్ సుమలత, డాక్టర్ సంజీవనిలు అన్నారు. చైతన్యపురిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా న్యాయ కళాశాలలో సెమినార్ హాల్‌లో మానసిక శ్రేయస్సు వర్క్‌షాప్



జరిగింది. ఈ వర్క్‌షాప్ "వ్యక్తిత్వ ప్రవర్తన లక్ష్య నిర్దేశం, ఒత్తిడి నిర్వహణ నైపుణ్య అభివృద్ధి"పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒత్తిడి నిర్వహణ, లక్ష్య నిర్దేశం వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలను వివరించారు. మానసిక శ్రేయస్సును కాపాడుకోవడానికి విలువైన అంతర్దృష్టులు, వ్యూహాలను వివరించారు- ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. మానస, వైస్ ప్రిన్సిపల్ పి. కవిత అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ ఔట్‌సోర్సింగ్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి: 673 మంది డిమాండ్

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
హైదరాబాద్ జలమండలి(హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బీ)లో గత 10 నుంచి 20 సంవత్సరాలుగా నిరంతరంగా పనిచేస్తున్న 673 మంది ఔట్‌సోర్సింగ్ బిల్ కలెక్టర్లు, మీటర్ రీడర్లు తీవ్ర ఉద్యోగ భద్రత సమస్యను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.60 ప్రకారం నెలకు రూ.15,600 వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు నవంబర్ 2022 నుంచి అమలులో ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఎటువంటి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండానే మమ్మల్ని డైలీ వేజ్ విధానానికి మార్చుతూ టెండర్ ప్రక్రియ చేపట్టడం అన్యాయమని వారు పేర్కొన్నారు.

గత నెల 6వ తేదీ నుంచి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా సంబంధిత అధికారులు స్పందించలేదని తెలిపారు. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం లు మీటర్ రీడర్లను ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించినప్పటికీ, వాటిని పక్కనపెట్టి ప్రైవేట్ ఏజెన్సీలకు లాభం చేకూర్చే విధంగా వ్యవస్థను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీలు బిల్లులు జనరేట్ చేసి లాభాలు పొందుతున్నప్పటికీ,

ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత.కనీస వేతనం రూ.15,600 వంటి మౌలిక హక్కులు మీటర్ రీడర్లకు అందడం లేదన్నారు. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాకుండా, పబ్లిక్ సెక్టార్‌లో జరుగుతున్న శ్రమ దోపిడీ అని తెలిపారు. జీఓ-60 ప్రకారం వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ పూర్తిగా అమలు చేయాలి, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఎంఏ అండ్ యూడీ లో సాంక్షన్ పోస్టుల కింద మీటర్ రీడర్లను లెక్కల్లో చూపిస్తూ తక్షణమే జీఓ విడుదల చేయాలి,

**673 మంది మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే, శాంతియుతంగా అయినా పోరాటాత్మకంగా అయినా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ స్టేట్ జేఏసీ ప్రెసిడెంట్ పులి లక్ష్మయ్య, తెలంగాణ జన సమితి కార్మిక శాఖ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మందాల బాలకృష్ణ రెడ్డి, ప్రైవేట్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కాలమడుగు రాజేందర్, జహీర్ (జీహెచ్ఎంసీ), రమేష్, ఉపేందర్, మనోజ్, వినోద్, శ్రీకాంత్, సోమి రెడ్డి, రవి, అంజి రెడ్డి, విక్రమ్, మహేందర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయాలకు గౌరవమివ్వండి

**- అధికారులకు అందె లక్ష్మణ్ రావు హితవు**

**అధికారులారా.. నాయకుల తొత్తులుగా మారకండి**



మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):
జీహెచ్ఎంసీ పరిధిలోని మణికొండ సర్కిల్‌లో కొంతమంది చిన్నా-పెద్ద స్థాయి ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులకు తొత్తుల్లా వ్యవహరిస్తూ, వారి వెంట సెక్యూరిటీ ఆఫీసర్ల మాదిరిగా తిరుగుతున్నారని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నారని, ఇది సమాజంలో సిగ్గుచేటని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను విస్మరించి వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయడం రాజ్యాంగ విరుద్ధమని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అధికారులు ఇలా వ్యవహరిస్తే, ఇలాంటి అవకాశవాద ధోరణిని సమాజం ఎప్పటికీ క్షమించదని హెచ్చరిస్తున్నారు.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనే మురుగు నీటి పారుదల సమస్యలు గుర్తొచ్చినట్లుగా ప్రజాక్షేత్రంలోకి వచ్చి, తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూప కుండా కేవలం నాటకాలు చేయడం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, ప్రతి అంశాన్ని మూడవ కంటితో గమనిస్తున్నామని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో దోమల నియంత్రణ, పారిశుధ్య సమస్యలపై కౌన్సిల్‌లో ఎందుకు చర్చకు పెట్టలేదో ఇప్పటికైనా సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.






## కొలువుతీరిన మహేశ్వరం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మునగపాటి నవీన్**

**మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా**

మహేశ్వరం, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహేశ్వరంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు, అందులో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం గ్రామపంచాయతీలో మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డి, మహేశ్వరం సర్పంచ్ గా మునగపాటి నవీన్ ప్రమాణస్వీకారం చేయించారు, ఆయనతోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మునగపాటి నవీన్ తో పాటు పాలకవర్గంతో కలిసి భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని నవీన్,అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్ని గ్రామ పంచాయతీల కన్న మహేష్ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## పాల్మాకుల గ్రామ నూతన పాలకవర్గానికి అభినందనలు

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం పాల్మాకుల గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని, ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ భేదాలు పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. పాల్మాకుల గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని, నిధుల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు.

## అసిఫ్ నగర్ గెజిటెడ్ ప్రభుత్వ పాఠశాలలో గణిత ల్యాబ్ ప్రారంభోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా అసిఫ్ నగర్ మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (గెజిటెడ్) నందు గణిత ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. రామానందయ్య, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, గోషాకట్ ప్రధానోపాధ్యాయురాలు సునీతా యాదవ్ తో కలిసి ఘనంగా ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం తార్కిక ఆలోచనను పెంపొందిస్తుంది. చదివి నేర్చుకున్న దానికంటే చేసి నేర్చుకున్నది ఎంతో గుర్తుంటుందని పిల్లలకు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పిల్లలు గణిత ల్యాబ్ ను బాగా ఉపయోగించుకోవాలని అన్నారు.పిల్లలకు గణిత క్విజ్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా






పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం కోసం విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగింది. పౌష్టికాహారం తినడం వల్ల అనారోగ్య బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని,మంచిగా చదువుకుంటామని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు జె సునీత పిల్లలకు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్ మనోహర్, ప్రకాష్, హిమబిందు, సమీన, జీనత్ బేగం, మాధవీలత, కారోల్, నీరజ్ మరియు వెంకటేశ్వర రావులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు, వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** మండలంలోని 20 గ్రామపంచాయతీలో సోమవారం నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ధర్మారెడ్డి పల్లిలో గ్రామ సర్పంచ్ గా సామ రవీందర్ రెడ్డి, దంతూరు గోరుగంటి సువర్ణ రవీందర్ ,జిబ్లక్ పల్లిలో ఆర్ల కావ్య వెంకటేష్, ధోతి గూడెంలో యాట జంగయ్య , అంతమ్మ గూడెంలో గుమ్మి జంగారెడ్డి, కనుముకు లలో చుక్క శోభా శంకర్, భీమనపల్లి లో కర్నాటి వరలక్ష్మీ పాండు, జలాల్ పూర్ లో శాపాక లింగస్వామి, మెహర్ నగర్ లో సిలువేరు లక్ష్మయ్య, శివారెడ్డి గూడెంలో బొక్క మల్లారెడ్డి, ఇంద్రియాలలో ధీరావత్ వెంకటేష్, రామలింగంపల్లి లో మండల రేనమ్మ , గౌస్ కొం డలో మునుకుంట్ల నరేష్, పెద్ద రావులపల్లి లో మో టే బాలకృష్ణ, కప్రా యపల్లి లో రాగి రు నర్మదా సత్యనారాయణ గౌడ్, జూలూరులో కాసుల అంజయ్య గౌడ్, పెద్దగూడెంలో ఫకీరు లతా నర్సిరెడ్డి, జగత్ పల్లి లో ఇట్టమో ని గీతా మహేష్, పిల్లాయిపల్లి లో పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, దేశ్ ముఖి లో దుర్గం జంగయ్య యాదవ్, లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు . గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. పిలాయిపల్లి జూలూరు గ్రామాల్లో జరిగిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి,



నాయకులు మన్నెం వెంకట్ రెడ్డి, బోదాసు ఈదయ్య, తోట శ్రీనివాస్, బండి కృష్ణ గౌడ్, నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి గరిసే జంగయ్య, ఆర్ల లింగస్వామి యాదవ్, కాటంరాజు ,దోటి కుమార్, గుడిసెల భూషణ్, ఉప సర్పంచ్ లు బంధారపు లక్ష్మణ్ గౌడ్, కొమిరే కిరణ్, వార్డు మెంబర్లు సామ సులోచన,సామ మోహన్ రెడ్డి, కొమిరే అంజమ్మ, సుర్వి ప్రియాంక, కొమిరే విజయ్, కనక బోయిన లావణ్య లావణ్య, ఆమని గంటి నరసింహ, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో మోత్కూరు విద్యార్థులు ప్రతిభ...

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** హైదరాబాద్ మియాపూర్‌లో ఈ నెల 21 జరిగిన ఆల్ స్టైల్స్ జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూరుకు చెందిన స్టాండర్డ్ షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే డూ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వివిధ గోల్డ్ మెడల్స్, సిల్వర్ మెడల్స్ ,బ్రాంజ్ మెడల్స్ సాధించాలని సీనియర్ కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బ్లాక్ బెల్ట్ సీనియర్ అమ్మాయిల కరాటే విభాగంలో ఎన్. సాక్షి, గోల్డ్ మెడల్ బి. రేణుశ్రీ సిల్వర్ మెడల్ సాధించారు. జూనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో సి.హెచ్ వీణ గోల్డ్ మెడల్ కే. సిరిచందన సిల్వర్ మెడల్ సాధించారు.

సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ కటావిభాగంలో ఎం అద్వైత గోల్డ్ మెడల్ సాధించారు. సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ అబ్బాయిల స్పారింగ్ విభాగంలో కె శివ కృష్ణ, గోల్డ్ మెడల్ బి శ్రీరామ్ సిల్వర్ మెడల్ సాధించారు అలాగే సబ్ జూనియర్ బ్లాక్ బెల్ట్ అబ్బాయిల కటావిభాగంలో బి శ్రీమాన్ గోల్డ్ మెడల్ సాధించారు. బ్రౌన్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఎన్ సోనాక్షి ,గోల్డ్ మెడల్ బి.లలిత, సిల్వర్ మెడల్ డి సహస్ర బ్రాందీ మెడల్ సాధించారు. సీనియర్ బ్రౌన్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఏం విమల శ్రీ ,గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే బ్లూ బెల్ట్ కటావిభాగంలో డి అనుశ్రీ ది తనుశ్రీ ఏ.సిరివెన్నెల ,సిల్వర్ బ్రాంజిమెడల్స్ సాధించారు. పరుపులు బెల్టు అబ్బాయిల కటావిభాగంలో ఏ ప్రేమ్ కుమార్ గోల్డ్ మెడల్ బి అక్షయ్ సిల్వర్ మెడల్ సాధించారు.

పర్పుల్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో ఎల్ శ్రీ శాన్వి గోల్డ్ మెడల్ సాధించారు. సబ్ జూనియర్ పరుపులు బెల్ట్ అమ్మాయిల



స్పారింగ్ విభాగంలో పిలేక్షశ్రీ గోల్డ్ మెడల్ సాధించారు. బ్లూబెల్టు కట్ట విభాగంలో బ్లూ బెల్ట్ కటావిభాగంలో బి. మధుశ్రీ ,గోల్డ్ మెడల్ ఏ సిరివెన్నెల, సిల్వర్ మెడల్ సాధించారు. గ్రీన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో బి. మనోజ్, ఏ అంజిత్ కుమార్ ,సిల్వర్ మెడల్ సాధించారు. సబ్ జూనియర్ గ్రీన్ బెల్ట్ కటావిభాగంలో ఎన్ అయాన్స్ గోల్డ్ మెడల్ పి అరుష్ సిల్వర్ మెడల్ సాధించారు. ఆరెంజ్ కటవీభాగంలో ఎండి అంజుమ్, గోల్డ్ మెడల్ ఎం.డి శుభ సిల్వర్ మెడల్ సాధించారు. గ్రీన్ బెల్టు స్పారింగ్ కటావిభాగంలో పి. ఆరుష్ సిల్వర్ మెడల్ సాధించారు. వైట్ బెల్ట్ కటా విభాగంలో ఆర్ చరణ్ గోల్డ్ వైట్ బెల్ట్ అమ్మాయిల కటావిభాగంలో బి .రుషిక గోల్డ్ మెడల్ సాధించారు. సీనియర్ బ్లూబెల్టు కథ విభాగంలో ఆర్. సాన్విత సిల్వర్ మెడల్ ది శాంతి బ్రాందీ మెడల్ సాధించారు. పరుపులు బెల్ట్ కటా విభాగంలో ఈ అఖిల్ తేజ్. కె రాకేష్, బ్రాంజి మెడల్స్ సాధించారు.

వివిధ విభాగాలలో పథకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ ,జూడో విభాగం జిల్లా కార్యదర్శి , పి.బాలరాజు స్థానిక సీ.ఐ. సి. వెంకటేశ్వర్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జ లక్ష్మీనర్సింహ్మా రెడ్డి ఎం.ఈ.ఓ తీపి రెడ్డి , గోపాల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జుడో కోచ్ కరాటే ఇన్స్ట్రక్టర్స్ కనుకు రాజు, చొల్లేటి నరేష్, పోచం మచ్చేందర్, పుల్కరపు నిఖిల్, ఊర మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన సర్పంచులు, పాలకవర్గ. ప్రమాణోత్సవాలు...

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని 10 గ్రామపంచాయతీలల్లో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు అధికారికంగా తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు స్వయంగా హాజరై ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాలను సర్పంచులచే నిర్వహించారు.. పనకబండలో లోతుకుంట రేణుకబిబిఅనిల్ సర్పంచ్ గా ఎన్నిక కావడంతో ఎంపీడీవో బాలాజీ నాయక్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. పాలడుగు లో సర్పంచిగా ఎన్నికైన అంతటి భగవంతు గౌడ్ డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. దాచారం గ్రామ సర్పంచ్ గా కర్నె జ్యోతి ని తహశీల్దార్ జ్యోతి ప్రమాణం చేయించారు. అనాజీపురంలో బీసు వెంకటయ్యచే ఎం.ఈ.ఓ తీపిరెడ్డి . గోపాల్ రెడ్డి, ముషిపట్ల లో పైళ్ల నర్సిరెడ్డి"చే పి. ఆర్ ఏ.ఈ. శివ, రాగిబావి లో మెండు శ్రీవాణి చే ఎం.పి ఓ పైళ్ల, జనార్దన్ రెడ్డి సదర్శాపురం గ్రామంలో మునుకుంట్ల నీలకంఠం చే ఇరిగేషన్ ఏఈ పి. అఖిల్ ప్రమాణ స్వీకారం చేయించారు. పొడిచేడు"లో జిట్ట సైదులు చే ఇరిగేషన్ ఈ.ఈ మంగులాల్, దత్తప్పగూడెం లో గుండు యాదగిరి చే ఎంపీఓ జనార్దన్ రెడ్డి, పాటిమట్లలో బండ రమా విజయ్ రెడ్డి చే ఎం.ఏ.ఓ వర్ధేమాన్ కీర్తి ప్రమాణ స్వీకారం చేయించారు .ప్రమాణ స్వీకారం అనంతరం ఆయా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పారిశుధ్యం, తాగునీటి సమస్యలు, రహదారులు, వీధిదీపాలు, సంక్షేమ పథకాల



అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజలసమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారుల సమ న్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. అధికారులు మాట్లాడుతూ... ప్రభుత్వ మార్గదర్శకా లను తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శక పాలన అందించాలని సూచించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజల సహకారంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని నూతన సర్పంచులకు శు భాకాంక్షలు తెలిపారు.

# గంగారం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన మునవత్ దేవేందర్ నాయక్

**మహేశ్వరం, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం గంగారంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మహేశ్వరం మహేశ్వరం మండలం గంగారం గ్రామం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు అందరిని ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్ హాజరై వీరిని ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన ము నవత్ దేవేందర్ నాయక్, తో పాటు ఉప సర్పంచ్ మహేందర్. వార్డ్ మెంబర్స్ కు ప్రమాణం చేస్తూ శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని, భారతదేశ సార్వ బౌ మత్వం, ఏకత్వన్నీ కాపాడుతానని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియమా నిబంధన ప్రకారం, నా విధులు బాధ్యతలు భయము పక్షపాతము లేకుండా నిష్టతతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు . అనంతరం గంగారం. మైలార్ బై తండా. గంగారం తండా. భారీ ర్యాలీతో సర్పంచ్ మునావాత్ దేవేందర్ నాయక్ గ్రామస్తులకు శు భాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా గ్రామప్రజలందరూ గెలిపించినందుకు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని తెలిపారు. ప్రతి గడపగడపకు తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుంటానని గంగారం గ్రామ పంచాయతీని గ్రామాన్ని మన అందరం కలిసి చక్కదిద్దుకొని అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు. గ్రామ వార్డు సభ్యులందరూ, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.






# కరాటేలో జాతీయస్థాయిలో మెరిసిన విద్యార్థులు

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విమలశ్రీ ,సాక్షి వీణ, మధుశ్రీ లు జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారని కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 21 హైదరాబాద్‌లోని మియాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు దేవినేని అరవిందరాయుడు ఉపాధ్యాయులు అభినందించారు.







# పాలడుగు గ్రామాన్ని అభివృద్ధికై శక్తివంచన లేకుండా కృషి చేస్తా...

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** పాలడుగు గ్రామాన్ని అభివృద్ధి ధ్యేయంగా తన శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తారని ఆ గ్రామ నూతన సర్పంచ్ అంతటి భగవంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు నూతన సర్పంచ్ బాధ్యతలుగా స్వీకరించిన సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా అన్ని కాలనీ లకు సీ.సీ. రోడ్లు, డ్రైనేజీ వీధిలైట్లు వేసవి కాలంలో ప్రజలకు నీటి ఎద్దడిని రాకుండా ముందస్తు ప్రణాళికలు రచించి అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఏలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని భగవంత్ గౌడ్ కోరారు. ఈ సమావేశంలో ఆయన వెంట ఉప సర్పంచ్ దరిపల్లి సైదులు , వార్డు సభ్యులు జోరుక బిక్షం, మోత్కూర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాల మల్లేష్ గౌడ్‌ని సన్మానించిన కొండాపురం సర్పంచ్

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో కుల సంఘాల పాత్ర కీలకం**
**- కొండాపురం సర్పంచ్ వెంకటరెడ్డి**

**మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కులసంఘాల పాత్ర కీలకంగా ఉంటుందని కొండాపురం గ్రామ సర్పంచ్ కొప్పుల వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కొండపురం గ్రామ సర్పంచ్ గా గ్రామానికి చెందిన



కొప్పుల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన్ని ఏకగ్రీవం చేయడంలో కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్‌ని వారి నూతన పాలకవర్గంతో కలిసి ఘనంగా సన్మానిం చారు. అలాగే గ్రామ ప్రజలకు అన్ని పార్టీల నాయకులకు అన్ని కుల సంఘాల నాయకులకు యువతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నూతన పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎర్ర సోమిరెడ్డి

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి పల్లి గ్రామ సర్పంచ్‌గా ఎర్ర సోమిరెడ్డి



ప్రమాణం స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు ఉప సర్పంచ్ ఇంజమూరి భిక్షపతి ,వార్డు సభ్యులు ,పాలకవర్గం సభ్యులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేను మీ తండ మంజుల నరసింహ గౌడ్

**పల్లెర్ల గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న**

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన తండ మంజుల నర్సింహ్మా గౌడ్.అనంతరం వారు



మాట్లాడుతూ పల్లెర్ల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ,ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మన ఊరిని మరింత అభివృద్ధి చేసుకుంటూ, పథకాలు, సంక్షేమ పథకాలు, కులమతాలకు, పార్టీల అతీతంగా పని చేస్తానని మాట ఇచ్చారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## నూతన సుద్దాల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకార మహోత్సవం...

**గుండాల, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** గుండాల మండల సుద్దాల పరిధి గ్రామంలో నూతన సర్పంచ్ గడ్డమీది మహోదయ్ ,ఉప సర్పంచ్ కాసం నాగేష్,వార్డు నెంబర్లు ప్రమాణ స్వీకారం మండల ఆఫీసర్ల సమక్షంలో సుద్దాల గ్రామాలలో పంచాయతీ ఆఫీస్‌లో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుద్దాల గ్రామాలలో కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. సర్పంచ్ ఉప సర్పంచ్,వార్డు నెంబర్లు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని సమస్యలు తీర్చి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని ఈ కార్యక్రమంలో వెల్లడించారు. పార్టీలకతీతంగా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధిలో భాగంగా పనిచేస్తామని నూతన పాలకవర్గ సభ్యులు తెలిపారు.

## అల్లాడి రామేశం వర్ధంతి సందర్భంగా చీరల పంపిణీ

**కోరుట్ల, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అల్లాడి రామేశం మొదటి సంవత్సరీకం సందర్భంగా మున్సిపల్ కార్మికులకు వారి కుమారులు కుటుంబ



సభ్యులు చీరలు పంపిణీ చేశారు. సుమారు రెండు వందల ఏభై మందికి అన్నదానం నిర్వహించి మున్సిపల్ కార్మికులకు ,వస్త్రాధానము వారి కుమారులు అల్లాడి ప్రవీణ్, మహేష్ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా స్థానికులు మున్సిపల్ కార్మికులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.

## గోపరాజుపల్లి పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**వలిగొండ, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ సలిగంజి పృథ్వీ,ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌గా ఎన్నికైన సలిగంజి పృథ్వీ దైవ సాక్షిగా



రాజ్యాంగబద్ధంగా తన విధులు నిర్వహిస్తానని ప్రమాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, గ్రామాభివృద్ధియే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి అంజయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీ పి నవనీత, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** పనకబండ గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ లోతుకుంట రేణుకబిబి అనిల్ అన్నారు. సోమవారం నాడు మండలంలోని పనక బండ గ్రామ పంచాయతీ కార్యాల యంలో రేణుక ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా అధికారులు, గ్రామస్తుల సహకారంతో పనక బండ గ్రామాన్ని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, వార్డు సభ్యులు పైళ్ళ మహాలక్ష్మి సతీష్, వార్డు సభ్యులు మాజీ ప్రధాత్ ప్రజాప్రతినిధులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# సిరికొండలో పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణం

**కోరుట్ల, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** జిల్లా కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీఓ పసునూరి వెంకట రాజశేఖర్ సమక్షంలో సర్పంచ్ ముదం రవి,ఉప సర్పంచ్ చిట్కూరి మల్లయ్య,వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం సిరికొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ గా ఎన్నికైన ముదం రవి దైవ సాక్షిగా రాజ్యాంగబద్ధంగా తన విధులు నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

అలాగే ఉప సర్పంచ్ చిట్కూరు మల్లయ్య వార్డు సభ్యులు కూడా వరుసగా ప్రమాణం చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముదం రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అమూల్యమైన ఓటు వేసి గెలిపించిన సిరికొండ ప్రజలకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విజయం నా ఒక్కడిదే కాదని సిరికొండ గ్రామ ప్రజలందరిదని సామాన్యుడి గొంతుకగా గ్రామపంచాయతీలో అడుగుపెడుతున్నానని ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా సేవ చేస్తానని గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నదని ముఖ్యంగా మౌలిక సదుపాయాలు,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం ,వీధిదీపాల ఏర్పాటు,అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.సురక్షితమైన త్రాగునీరు ప్రతి ఇంటికి అందేలా చేయడమే ప్రథమ లక్ష్మని గ్రామాన్ని స్వచ్ఛ సిరికొండగా తీర్చిదిద్దడమే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తానని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి సంక్షేమదారుడుకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తానని అన్నారు సిరి కొండ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అందు బాటులో ఉంటూ గ్రామ సేవకుడిగా పని చేస్తానని అన్నారు.ఉప సర్పంచ్ చిట్కూరు మల్లయ్య మాట్లాడుతూ సర్పంచితో కలిసి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని వార్డు సభ్యులందరినీ కలుపుకొని పక్షపాతం లేని పాలన అందిస్తానని పేర్కొన్నారు.

వార్డు సభ్యులు కూడా తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానం చేశారు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముంజ వెంకటేష్,చౌలమద్ది మమత,చౌలమద్ది రాగప్రియ,పొన్నం సుగంధ, ముంజ గిరి,గుంట మహేష్,తోపారపు వసంత, జూంబర్తి లహరి,గాండ్ల రమేష్,కోడిపల్లి లాస్య,పాలేపు హరీష్,సిరికొండ విడిసి చైర్మన్ కందరి కిషన్ రెడ్డి,వైస్ చైర్మన్ లొకిని గంగా నర్సయ్య,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కందారి జీవన్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ లు దులూరి శ్రీధర్, గాండ్ల స్వామి,నాయకులు కోడిపల్లి శేఖర్, ముబీన్, అల్లే రాందాస్,వడ్డాటి సునీల్,ముంజ నవీన్,సంక శంక రయ్య, ముదం జలందర్,చుక్క అశోక్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నాంచారిపేట నూతన పాలకవర్గాన్ని సన్మానించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్

**పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి - ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**

**మోటకొండూర్, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** నాంచారి పేట గ్రామాన్ని నూతన పాలకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారిపేట గ్రామపంచాయతీ పరిధిలో గెలుపు పొందిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి షీల్డు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వరకే పార్టీలు ఉంటాయని ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గమంతా కలిసి పనిచేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తూ గ్రామాన్ని మండలంలోని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని సూచించారు. మా ఫౌండేషన్ నుండి గ్రామానికి కావాల్సిన సహకారం ఎప్పుడూ అందిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# నేత్రపర్వంగా అయ్యప్ప పదునెట్టాంబడి పూజ

**కోరుట్ల, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణంలోని గంగంపేటలో సోమవారం రోజు కన్నె స్వాములు గెల్లే మణిదీప్, మనోహర్, గురుస్వామి గెల్లే శ్రీనివాస్ ఇంట్లో పదునెట్టాంబడి పూజ ఘనంగా జరిగింది. అర్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ముందుగా పుణ్యాహవచనం, గణపతి సుబ్రహ్మణ్య, నవగ్రహ, గౌరీ, అయ్యప్ప, అష్టాదశ కలశ పూజ, పద్దెనిమిది మెట్ల పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, ఉత్సవమూర్తులను ఫల, పంచామృతాలతో అభిషేకించి ప్రత్యేక పూలతో అలంకరించారు. పూజలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని భజనలు చేయగా ఆ ప్రాంతమంతా భక్తి పారవశ్యంతో నిండి పోయింది. పూజలో స్వాముల పూజ, భజనలు, భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని రవీందర్ భక్తి వీడియో వారు ప్రత్యక్ష ప్రసారం చేశారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అందించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు చిద్రాల నారాయణ, ప్రధాన కార్యదర్శి, తోట రాజు, కోశాధికారి జూంబర్తి రమేష్, గురు స్వాములు, సాయిరాం గోపాల్, తోట రాజు, దగ్గుల నర్సయ్య, నిమ్మల నవీన్ రాజ్, శంకర్ గౌడ్, రతన్, కోటేశ్వర్, కత్తి రాజ్ శంకర్, పెద్ద ఎత్తున అయ్యప్ప దీక్ష పరులు, భక్తులు పాల్గొన్నారు.

# శేరిగూడ పంచాయతీ ఎన్నికలపై విచారణ చేపట్టాలి

- గెలిచిన సర్పంచ్ అభ్యర్థి నివేదిత సోదరికి ఎన్నికల్లో విధుల ఎలా కేటాయిస్తారు,
- ఆమె రిగ్గింగ్‌కి పాల్పడి నివేధితను గెలిపించింది
- ఆమెపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి, కలెక్టరు ఫిర్యాదు



**శంకర్‌పల్లి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** శంకర్‌పల్లి మండలం శేరిగూడ పంచాయతీ ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని ఓడిన సర్పంచ్ అభ్యర్థులు చీర మౌనిక, గంగాభవాని డిమాండ్ చేశారు ఎన్నికల విధుల జాబితాలో పేరులేని ఉద్యోగి అనిత(కోహీర్ నవిత) తమ గ్రామ ఎన్నికల్లో పోలింగ్ రోజున పీవోగా ఎలా విధులు నిర్వహిస్తారని ప్రశ్నించారు.శేరిగూడలో విధులు నిర్వహించిన అధికారుల జాబితా ఇవ్వాలని ఎంపీడీవోను కోరారు.అనిత(కోహీర్ నవిత) విధులు నిర్వహిస్తూనే ముఖానికి స్కార్ఫ్ కట్టుకొని పోటీలో ఉన్న తన సోదరి బొల్లారం నివేదిత ఇంద్రసేనారెడ్డికి ఓటు వేయాలని చెప్పిందని ఆరోపించారు.వృద్ధులను ఓటు వేయనీయకుండా ఆమెనే వారి ఓటు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నామినేషన్ రోజున మోకిల క్లస్టర్ కేంద్రంలో నివేదితకు స్వాగతం పలికిందని, ప్రచారంలో సైతం పాల్గొన్నదని ఆరోప ణలు చేశారు. రాజేంద్రనగర్లోని ఏడీఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అనిత(కోహీర్ నవిత) పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ విష యమై ఎంపీడీవో వెంకయ్యగౌడ్ను వివరణ కోరగా శేరిగూడ గ్రామస్తులు నవితపై ఫిర్యాదు చేశారని, ఉన్నతాధికారులకు తగు చర్యల నిమిత్తం నివేదించినట్లు తెలిపారు.



## అమ్మనబోల్, ఆబిద్ నగర్ గ్రామాలలో ఘనంగా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారాలు

**పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి**

**మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు , అభినగర్ గ్రామ నూతన సర్పంచులుగా ఎన్నికైన మామిడాల నర్సమ్మ- మల్లయ్య, నాయిని అమరావతి- రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్లుగా కోల కృష్ణ



గౌడ్,సై రెడ్డి కృష్ణారెడ్డి ఇరు గ్రామాల వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం ఆయా గ్రామాల్లో సోమవారం ఆ గ్రామ ప్రజల పలు పార్టీల నాయకుల ముందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీరామనుజం జయంతి

**కోరుట్ల, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో శ్రీరామనుజం జయంతి సందర్భంగా శ్రీమతి మామిడాల శ్రీలత గణిత శాస్త్ర అధ్యాపకురాలు ఆధ్వర్యంలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది ఇందులో





భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ సార్ మాట్లాడుతూ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను స్పష్టంగా వివరించారు గణిత శాస్త్ర అధ్యాపకురాలు శ్రీలత మామిడాల మాట్లాడుతూ రామానుజన్ ఖ్యాతిని ఆయన గణిత శాస్త్రానికి చేసిన కృషిని సంపూర్ణంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళా కళాశాల వైస్ ప్రిన్సిపాల తోటి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## తెర్యాల బిఆర్ఎస్ పార్టీ నుండి పలువురు సస్పెండ్



**మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కారణంగా తేర్యాల గ్రామానికి చెందిన భూరెడ్డి రవీందర్ రెడ్డి , గంగుల వెంకటరెడ్డి లను బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఆరు సంవత్సరాల వరకు సస్పెండ్ చేస్తున్నట్లు ఆ గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బలగాని రాజు గౌడ్ మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం తేర్యాల గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి కాకుండా ఇతరులకు మద్దతిచ్చి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు వారిని మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.






## కదిరేణిగూడెం గ్రామ సర్పంచ్‌గా జెట్ట లత మహేశ్వర్ బాధ్యతల స్వీకరణ

**నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):**
అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని కదిరేణిగూడెం గ్రామ సర్పంచ్ జెట్ట లత మహేశ్వర్ అన్నారు .సోమవారం వారు ఉప సర్పంచ్ తమ నూతన పాలకవర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయం గా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు,యువత,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బ్రిలియంట్ స్కూల్‌లో అంతర్జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన పోటి, స్పీచ్ నిర్వహించి సర్టి



ఫికెట్లు అందజేశారు. గణిత దినోత్సవం సందర్భంగా గణితం భోధించే టీచర్లకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి, ఉపాధ్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, నాగరాణి, లావణ్య, మెహరాజ్, నాగలక్ష్మి, గౌతమి, మౌనిక, అశ్విని,భవాని, ఉమ, అఖిల, మిషన్ పరివార్తన్ టీమ్ చంద్రవాసు, పరమేష్, మేఘన, శ్రీవిద్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చాడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : సర్పంచ్ ఆకుల శ్రీను

**నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం**

**మోటకొండూరు, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**
అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని చాడ గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీను అన్నారు





.సోమవారం వారు ఉప సర్పంచ్ తమ నూతన పాలకవర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, పలు పార్టీల నాయకులు, యువత, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ముత్తిరెడ్డిగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త

- సర్పంచ్ బుడిగే బాలరాజు
- నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం
- మొదటగా పాలకవర్గంతో మొక్కలు నాటిన సర్పంచ్
- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- తొందరలో గ్రామ ప్రజలు రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు

**మోటకొండూరు, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**
అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో ముత్తిరెడ్డిగూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు అన్నారు .సోమవారం వారు ఉప సర్పంచ్ మంచాల వెంకన్న తమ నూతన పాలకవర్గం1వ వార్డు దేవరాజు మల్లమ్మ ,2వ వార్డు మంచాల రాధమ్మ, 3వ వార్డు పంతుల రమణ, 4వ వార్డు పీట్ల మచ్చగిరి, 5వ వార్డు కొండపల్లి శ్రీను, 7వ వార్డు రాజబోయిన రంజిత్, 8వ వార్డు గాదగానీ వెంకన్న, 9వ వార్డు గుర్రాల నిర్మల, 10వ వార్డు అడేపు నరేష్‌లతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రక్షణ కోసం మొదటగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నాం అని తెలిపారు. ప్రభుత్వ పాటశాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ సహకారం అందిస్తుందని అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు. అనంతరం గ్రామ పంచాయితీ ఆవరణలో పాలకవర్గంతో కలిసి మొక్కలు నాటారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు, యువత, గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి: బర్రె జహంగీర్

**ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన సర్పంచ్‌నీ అభినందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):**
ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్దే ధ్యేయంగా పని చేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు గ్రామ వార్డు సభ్యులకు బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండలంలోని అనాజిపురం రెడ్డి నాయక్ తండాలో నూతనంగా ఎన్నికై, ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన నూతన గ్రామ పాలక కమిటీల కార్యక్రమంలో ఆయన పాల్గొని హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీలే అత్యంత కీలకమైనవని, మహాత్మా గాంధీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' సాకారం కావడంలో స్థానిక ప్రజాప్రతి నిధుల పాత్ర ఎంతో అమూల్యమని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత స్థానిక పాలకవర్గాలదేనని గుర్తుచేశారు.

"మీ పదవీ కాలంలో గ్రామాల రోడ్లు, పరిశుభ్రత, పారిశు ధ్యం స్వచ్ఛమైన తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తద్వారా సీజనల్ వ్యాధులను అరికట్టి, 'ఆరోగ్య తెలంగాణ' సాధనలో మీ వంతు సహకారం అందించాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా చూడాలని సూచించారు. దేశానికి తెలంగాణ పల్లెలు ఆదర్శ, ఆరోగ్య గ్రామాలుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.



ఈసందర్భంగా రెడ్డి నాయక్ తండ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ భూక్య సునీత రమేష్ నాయక్ 18 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన తర్వాత పదవి బాధ్యతలు స్వీకరించడం పట్ల ఆయన అభినందించారు. ఇదే తరహాలో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో హీరేకార్ శ్రీనివాస్, మైలారం వెంకటేష్, ఎండి కరీం, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన లోతుకుంట రేణుక రాధారపు మల్లేశం, పైళ్ల మహాలక్ష్మిలను ఆత్మీయ సన్మానం

**మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):**
మండలంలోని పనకబండ గ్రామపంచాయతీకీ నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇంచార్జి కడియం రామ చంద్రయ్య, భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో బారాస, భాజపా కలిసి పని చేశాయి. సర్పంచ్ అభ్యర్థిగా బారాసకు చెందిన లోతుకుంట రేణుకబిబి అనిల్ కుమార్ పోటీ చేసి విజయం సాధించారు. ఈ గ్రామంలో 8 వార్డులు ఉండగా బారాస 2 బాజపాకు 2 కాంగ్రెస్ పార్టీకి 4 వచ్చాయి. (బారాస, భాజపా కు చెరో రెండువార్డులు విజయం సాధించారు) . బారాస భాజపా ఎన్నికల ముందు ఒప్పందంలో భాగంగా





బాజపా నుంచి ఘన విజయం సాధించిన రాదారపు మల్లేశం ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు సర్పంచ్ రేణుక బిఅనిల్, ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం వార్డు సభ్యులుగా పైళ్ల మహాలక్ష్మి విజయం సాధించి సోమవారం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎన్నికైన నూతన ప్రజాప్రతినిధులకు భాజపా తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి కడియం రామచంద్రయ్య, భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్‌లు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము, నల్ల పోగుల వెంకటేష్,, మహేశ్వరం సంజీవ, బత్తిని జయరాములు ,పైళ్ల సతీష్ మహాలక్ష్మి,, నిలిగొండ మత్స్య గిరి నాగరాజు, శివ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి ఆత్మకూరు పట్టణ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ , పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల పరుశరాములు ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గెలిచిన సర్పంచ్ లకు ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ ..పార్టీ లతో సంబంధం లేకుండా కులమతాలకు,పార్టీ లకు అతీతంగా పనిచేస్తూ ప్రజల మనుసులు గెలువాల్ని, నీది నాది అని తేడా లేకుండా అభివృద్ధి లో ముందుకు సాగాలని,గెలిచిన ఓడినా ప్రజల్లో ముందు ఉండాలని ఆయన తెలిపారు.




## గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా..

**ఆరెగూడెం గ్రామ సర్పంచ్ పెరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్**

**నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం**

**మోటకొండూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):**
అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాలసూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని ఆరె గుడెం గ్రామ సర్పంచ్ పెర బోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ ముదిరాజ్ అన్నారు. సోమవారం వారు ఉప సర్పంచ్ తమ నూతన పాలక



వర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు,యువత,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేను మీ ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న**

**ఆత్మకూరు (ఎం),డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం నూతన సర్పంచ్‌గా ఎన్నికైన బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు నా నమస్కారాలు ..ఈ రోజు నుండి మీకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తా,అభివృద్దే ముఖ్యదేయం డ్రైనేజీ సమస్య గాని,విధి లైట్లు, అండర్ డ్రైనేజీ సమస్య,సంక్షేమ పథకాలు, రోడ్లు సమస్యలు గాని తక్షణమే తిరుస్తా అందరం కలుపుకుని సమస్యలు, అభివృద్ధి లో పాటుపడుదాం అని వారు అన్నారు.

## అక్షర హై స్కూల్ ఘనంగా గణిత దినోత్సవం

**దంతాలపల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని అక్షర హై స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన అనేక రకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి



తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థుల కోసం గణిత క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు అనన్యసమానం. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు గణిత వ్యాసంగంలో ముందుకు సాగాలి" అని తెలిపారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి మహేష్, శిరీష, కర్ణాకర్, అనూష ఇక విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# పవర్లూమ్ కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరించాలి

### జిల్లా కలెక్టర్‌కు సీఐటీయూ వినతి

నల్లగొండ,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): పవర్లూమ్ కార్మికుల త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని పునరుద్ధరించి, చేనేత కార్మికుల తరహాలో రెండింతలు ఇవ్వాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. సోమవారం తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రారంభించిన పొదుపు పథకం 2025 మే నాటికి పూర్తయినదని అన్నారు. పునరుద్ధరించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలీతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నా పవార్ లూమ్ కార్మికులకి భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే విధంగా పొదుపు చేసుకోవడం కోసం అప్పటి ప్రభుత్వం చేనేత కార్మికులు 1200 బ్యాంకులో పొదుపు చేస్తే 2400, అనుబంధ కార్మికురాలు 800 బ్యాంకు లో జమ చేస్తే 1600 ప్రభుత్వం బ్యాంకులో జమ చేస్తుందని, పవర్ లూమ్ కార్మికులు 1200 బ్యాంకులో పొదుపు చేస్తే 1200, అనుబంధ కార్మికురాలు 800 బ్యాంకులో జమ చేస్తే ప్రభుత్వం 800 మాత్రమే బ్యాంకులో ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. 2025 మే నాటికి ఈ పథకం



పూర్తి కార్మికులకు డబ్బులు చెల్లించడం జరిగిందని అన్నారు. తిరిగి పునరుద్ధరించే సమయములో అదనంగా మరి కొంతమంది కార్మికులకు అవకాశం కల్పించడం కోసం జూలై నెలలో మిగతా పవర్లూమ్స్ కి జియో టాక్ వేసి కార్మికుల పేర్ల లిస్టులు తయారుచేసి ప్రభుత్వానికి పంపించారని. చేనేత కార్మికులకు ప్రారంభించి పవర్లూమ్ కార్మికులకు 4 నెలలు కావస్తున్న త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రారంభించకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే



పవర్లూమ్ కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ పథకం పునరుద్ధరించగలరని కలెక్టర్ ను కోరారు. అలాగే చేనేత కార్మికుల తరహాలోనే పవర్ లూమ్ కార్మికులకు కూడా రెండంతలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెలాఖరు నాటికి పునరుద్ధరించని యెడల జనవరి మొదటి వారంలోఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, పవర్లూమ్ వీవర్స్ అసోసియేషన్ జిల్లా డైరెక్టర్ వనం చంద్రశేఖర్, యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు ఉపాధ్యక్షులు,పెండెం బుచ్చి రాములు జిల్లా నాయకులు గంజి రాజేష్, దేవులపల్లి గిరిబాబు, జానకి రాములు, వెంకటేశం, ముడ వేణు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సబ్జెక్టుల కంటే అర్థమయ్యేది గణిత సబ్జెక్టే : మరియన్న

మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): స్థానిక సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు పాఠశాల ప్రాంగణంలో మహానీయ గణిత శాస్త్రవేత్త దివంగత శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ పసల మరియన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మరియన్న మాట్లాడుతూ విద్యార్థుల చదువులలో అన్ని సబ్జెక్టుల కంటే గణితమే సులభంగా అర్థమవుతుందని అన్నారు. అనంతరం విద్యార్థుల కోసం క్విజ్‌లు, గణిత పజిల్స్, పోస్టర్ తయారీ, మోడల్ ప్రదర్శనలు, సమస్య పరిష్కార పోటీలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించారు.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనలు ఆసక్తికరంగా ఆనందదాయకంగా విద్యార్థులకు, స్ఫూర్తించాయి. .ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని తమ పాఠశాల




విద్యార్థులను అభినందించినట్లు మరియన్న పేర్కొన్నారు.

ఈ పోటీలో పాల్గొనీ విజయ్ తెలుగు నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పసల విజయ, ఉపాధ్యాయులు,



విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): ప్రపంచం గర్వించదగ్గ భారత దేశ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులు గణిత అంశాలపై వివిధ రకాల ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు



గణిత అంశాలపై వేసిన ముగ్గులు సృజనాత్మకంగా కళాత్మకంగా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గణితాన్ని విద్యార్థులు భయం లేకుండా నేర్చుకుంటే చాలా సులభమైన సబ్జెక్ట్ అని అన్నారు. మనిషి జీవితంలో పుట్టుక నుండి చనిపోయే వరకు గణితం పైనే ఆధారపడి ఉంటుందని గణితం పట్ల భయాన్ని వీడి ఇష్టాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య , ఇండ్ల రాంప్రసాద్ , తౌర్ర ఉప్పలయ్య, ధర్మారపు వెంకటయ్య శ్రీనివాస్ రవీందర్ రెడ్డి జినుకల ప్రవీణ్ కుమార్ ,రవికుమార్ సుధీర్ కుమార్ బత్తిని రామకృష్ణ , మర్రి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చామాపూర్ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వాకిటి లింగారెడ్డి

మోటకొండూరు,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): మోటకొండూరు మండల పరిధిలోని చామాపూర్ గ్రామ సర్పంచ్ గా వాకిటి లింగారెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాకిటి లింగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చామాపూర్ గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ పెద్దల సహకారంతో



గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 28, 29న జనగామలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు పోస్టర్ ఆవిష్కరణ

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్ )ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యా సదస్సు మరియు రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు ఈ నెల 28, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ పాల్గొంటారు అని అన్నారు. మధ్యాహ్నం 2:30 గంటలకు విద్యా సదస్సు నిర్వహించనుండగా, దీనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్




29 డిసెంబర్ 2025 తేదీలలో జనగామ పట్టణంలో నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జనగామ జిల్లా ఆహ్వాన సంఘం తెలిపింది. డిసెంబర్ 28న ఉదయం 9:30 గంటలకు ఉపాధ్యాయుల మహా ప్రదర్శన, ఉదయం 11:00 గంటలకు ప్రారంభ సభ జరుగుతుంది. ఈ సభకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా అధ్యక్షత వహిస్తారు. పాఠశాల విద్య సంచాలకులు డా. ఇ.నవీన్ నికోలస్ (ఐఏఎస్) ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాయంత్రం 6:00 గంటలకు ప్రతినిధుల సభ, రాత్రి8:00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు, విద్యాభిమానులను టీఎస్‌యూటీఎఫ్ జనగామ జిల్లా ఆహ్వాన సంఘం కోరింది.

## మహిళల జీవనశైలి విధానం మార్పు చెందాలి

### - నీడ్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): మహిళల జీవనశైలి విధానంలో మార్పులు ఎంతో అవసరమని నీడ్ ఎన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం అన్నారు. సోమవారం నాడు మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో బోస్కో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళల జీవనశైలి ఆరోగ్య పరిశుభ్రత విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు అందరి ప్రమాణ స్వీకారం అనంతరం వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆరోగ్యాన్ని తెచ్చిపెడుతుందని చెడు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని మానసిక ఒత్తిడి ఆందోళన వదిలి నిద్ర వంటి సమస్యలు విడాలని అన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, గుండె




జబ్బులు, కొలెస్ట్రాల్, క్యాన్సర్లు, పక్షవాతం, అధిక బరువు గాడి తప్పిన జీవనశైలతో అనారోగ్యం తెచ్చుకోకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువతీ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన కొప్పుల వెంకట్ రెడ్డి

### గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృధి చేస్తా

మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామ సర్పంచ్‌గా కొప్పుల వెంకట్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొండాపురం గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పుల మహేందర్ రెడ్డి ,



వార్డు సభ్యులు కొండ పంచాక్షరి , తుమ్మల సంపత్ రెడ్డి , గుడ్డేటి అనూష రమేష్ , పీసరి మీనా, కొప్పుల సుభద్ర , కొప్పుల మల్లారెడ్డి , పంజాల వనిత ,గుడ్డేటి సుభాష్ , చాడ శశిధర్ రెడ్డి , గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా కోటేష్ , కారోబార్ సిర్పంగ భాష , గ్రామ ప్రజలు , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.






## గ్రామ అభివృద్దే ధ్యేయం

### కాటేపల్లి సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్

### నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం

మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): అన్ని పార్టీల,గ్రామ ప్రజల సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని కాటేపల్లి గ్రామ సర్పంచ్ పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్ అన్నారు .సోమవారం వారు ఉప సర్పంచ్ తమ నూతన పాలకవర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చెసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయం గా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు



అందుబాటులొ ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు,యువత,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్టూర్ గ్రామ సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన గట్టికొప్పుల సరిత మచ్చేందర్

మోటకొండూరు, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య): మోటకొండూరు మండల పరిధిలోని వర్టూర్ గ్రామ సర్పంచ్‌గా గట్టికొప్పుల సరిత మచ్చేందర్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ



నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటానని అన్నారు గ్రామ అభివృద్దేలక్ష్యంగా నాతోటి పాలకవర్గం సమన్వయంతో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .




## గ్రామ అభివృద్దే ధ్యేయం

### నాంచారిపేట సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్

### నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం

మోటకొండూరు, డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య): అన్ని పార్టీల,ప్రజా సలహాల సూచనలతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్త అని నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేశ్ యాదవ్ అన్నారు



.సోమవారం ఆయన ఉప సర్పంచ్ తమ నూతన పాలకవర్గంతో కలిసి గ్రామ పంచాయితీ వద్ద ప్రజలందరి ముందు సర్పంచ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు అనంతరం గ్రామ అభివృద్దే ధ్యేయం గా పని చేస్త అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులొ ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్త అని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతేక అధికారి,పంచాయతీ కార్యదర్శి,పలు పార్టీల నాయకులు, యువత,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## స్వాములవారి లింగోటం సర్పంచిగా
# పదవి ప్రమాణ స్వీకారం

నాంపల్లి, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంస్వాములవారి లింగోటం గ్రామంలో సర్పంచ్ గా ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పివి రామకృష్ణ శర్మ, గ్రామ సెక్రెటరీ వినయ్ కుమార్, మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన సర్పంచి గా ఏడుదొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి ఉప సర్పంచ్ గా గడ్డి శ్రీను వార్డు నెంబర్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు ఏడు దొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి వారి యొక్క సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టారు వారు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మాట్లాడుతూ లింగోటం గ్రామ సర్పంచ్ గా నేను ఊరి యొక్క సమస్యలన్నీ నా సమస్యలుగా భావించి వాటన్నిటిని ముందుండి పరిష్కరిస్తానని అలాగే సర్పంచ్ ఒక్క పదవి కాదు ఒక బాధ్యత ఊరిలో ఏ సమస్య వచ్చినా నా సమస్యల భావించి వాటన్నిటిని పరిష్కరిస్తారని అలాగే లింగోటం గ్రామాన్ని నల్గొండ జిల్లాలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసి నిలుపుతానని అన్నారు.

# అభివృద్ధి బాటలో లింగోటం

నాంపల్లి, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం లో నూతన సర్పంచి పదవి తీసుకున్న రోజున ఏడు దొడ్ల విజిత ప్రభాకర్ రెడ్డి తన సొంత నిధులతోని అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ కలర్స్ కరెంటు స్తంభాలకు స్ట్రీట్ లైట్లు వేశారు ప్రజల కోసం త్రాగునీరు మిషిన్



భగీరథ దగ్గర నల్ల పెట్టినారు తనదైన మార్క్‌తోని చూపిస్తున్నాడు అభివృద్ధి చూపిస్తున్నాడు ముందు ముందు ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేపడతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గడ్డి శ్రీను వార్డ్ మెంబర్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లపురాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకార బాధ్యతలు చేపట్టిన మంటిపల్లి మణిమాల శ్రీశైలం యాదవ్

నాంపల్లి, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మల్లపురాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన మంటిపల్లి మాణిమల శ్రీశైలం, ఉప్ప సర్పంచ్



గజ్జల యాదగిరి రెడ్డి వార్డు మెంబర్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే, ఊరిలో బోర్ వేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో MPDO రామకృష్ణ శర్మ, కార్యకర్తలు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణాల మాఫీ వెంటనే అమలు చేయాలి
### గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



మోత్కూరు,డిసెంబర్ 22(వార్త వేదిక సూర్య):
రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన వ్యక్తిగత చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేసి, నేతన్న బీమా పెండింగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంనాడు ఆయన మోత్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ చేనేత కార్మికులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి దాదాపు ఏడాది గడచిన అమలు చేయడంలో జాప్యం చేస్తుండటంతో తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఇటీవల రాష్ట్ర చేనేత కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా ప్రభుత్వం వెంటనే ఆర్థిక శాఖ నుండి చేనేత రుణమాఫీకి సంబందించిన 32 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రటించారని తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు జిల్లా చేనేత కార్యాలయానికి వచ్చినట్లు జిల్లా చేనేత అధికారులు ప్రకటన కూడా చేశారని చెప్పారు.. ఎన్నికల కోడ్ కారణంగా జాప్యం జరిగిందని, ఎన్నికల కోడ్ ముగిసినందున వెంటనే చేనేత కార్మికుల రుణమాఫీకి సంబందించిన డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలన్నారు. నేతన్న బీమా దాదాపుగా ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, నేతన్న భరోసా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికి అమలు కాలేదని తక్షణమే చేనేత సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# బీహార్ ముఖ్యమంత్రిపై చర్యలు తీసుకోవాలి

### ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్

నల్లగొండ,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
ముస్లిం మహిళా డాక్టర్ హిజాబ్ ను తొలగించి అవమానపరిచిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్ చేసినారు. సోమవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఆయుష్ వైద్యులకు నియామక లేఖలు అందిస్తూ ముస్లిం మహిళ హిజాబ్‌ను తొలగించిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అవమానకరమైన చర్యను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తీవ్రంగా ఖండిస్తుందనీ ఆమె అన్నారు. రాష్ట్రంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించడం అవమానకరమైన, సిగ్గుచేటు చర్యకు నితీష్ కుమార్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హిజాబ్ కేవలం బట్ట ముక్క కాదు ఇది విశ్వాసం, గుర్తింపు, వ్యక్తిగత ఎంపిక యొక్క వ్యక్తీకరణ. స్త్రీ ఏమి ధరించాలో నిర్ణయించుకునే హక్కులో జోక్యం చేసుకోవడానికి. ముఖ్యమంత్రి నీచమైన చర్య రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు,మహిళల స్వయం ప్రతిపత్తి హక్కులను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. మహిళలు తమ దుస్తులను నిర్ణయించుకునే హక్కు వారి గౌరవం, స్వయం ప్రతిపత్తి, సమానత్వంలో అంతర్లీనంగా ఉందని ఆమె అన్నారు. మహిళల దుస్తులను, ముఖ్యంగా ముస్లిం మహిళల దుస్తులను నియంత్రించడానికి రాష్ట్రం చేసే ఏ ప్రయత్నమైనా, సమానత్వం, మత స్వేచ్ఛ, వ్యక్తిగత స్వేచ్ఛ రాజ్యాంగ హామీలను ఉల్లంఘించడమే అవుతుందని, ఇటువంటి అవమానకరమైన ప్రవర్తన ప్రస్తుత సామాజిక, ఆర్థిక అణచివేతలను పెంచడానికి ముఖ్యంగా ముస్లిం మహిళలను లక్ష్యంగా చేసుకునేందుకు దోహదం చేస్తుందని అన్నారు. ఒకప్పుడు సామాజిక న్యాయం, లౌకికవాదం కోసం నిలబడతానని చెప్పుకున్న నితీష్ కుమార్ ఇప్పుడు మెజారిటీ, మతోన్మాద అజెండాలతో కూడిన విధానాలను తలకెత్తు కోవడం చాలా దురదృష్టకరం. క్రమశిక్షణ, పరిపాలన అనే నెపంతో ముస్లిం మహిళలను లక్ష్యంగా చేసుకోవడం సంస్థాగత వివక్ష తప్ప మరొకటి కాదు.






బీహార్ క్యాబినెట్ మంత్రి సంజయ్ నిషాద్, బిజెపి నాయకుల అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు అసహ్యకరమైనవి. ఈ చర్యతో నితీష్ కుమార్ ప్రస్తుతమున్న తిరోగమన, ఆర్ ఎస్ ఎస్ మనువాది పాలనలో తనను తాను విలీనం చేసుకుంటున్న తన మతతత్వ, పితృస్వామ్య ముఖాన్ని బయటపెట్టుకున్నాడు. నుస్రత్ పర్వీన్‌కు ఐద్వా సంఘీభావం తెలుపుతోంది. బీహార్ ముఖ్యమంత్రి రాజ్యాంగ విరుద్ధమైన ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు, పౌర సమాజం ఐక్యంగా డిమాండ్ చేయాలని పిలుపునిస్తోంది. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకటి లింగమ్మ, పట్టణ కమిటీ సభ్యురాలు బుజ్జమ్మ, అనురాధ, శ్రీ వాణి నుస్రత్ , ఫాతిమా, రజియా, లక్ష్మి, ప్రసన్న, సైదమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ టీ స్టాల్‌ను ప్రారంభించిన గిద్దె రాజేష్

నల్లగొండ,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
సూర్యాపేట జిల్లా మోతే మండలం మోతే గ్రామంలో ఒక కాలు ఒక చెయ్యి పూర్తిగా కోల్పోయి 100 శాతం వైకల్యంతో బాధపడుతూ, తన బతుకు దేరువు నిమిత్తం టీ స్టాల్ ఏర్పాటు చేసుకున్న వికలాంగుడైన జిల్లేపల్లి శివకృష్ణ కు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. సోమవారం మోతే మండల కేంద్రం లో జిల్లేపల్లి శివకృష్ణ ఉపాధి నిమిత్తం ఏర్పాటు చేసుకున్న అమ్మ టీ స్టాల్ ను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అమ్మ టీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అనుకోని ప్రమాదంలో ఓకాలు చెయ్యి కోల్పోయి ఎన్నో కష్టనష్టాలు అనుభవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే



పెన్షన్ పైనే ఆధారపడి జీవనం వెళ్లదీస్తున్న జిల్లేపల్లి శివకృష్ణ స్వశక్తితో బతికేందుకు నూతనంగా అమ్మ టీ స్టాల్ ను ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామణి 100% వైకల్యం ఇబ్బంది. పెడుతున్న ప్రభుత్వం నుంచి ప్రజా ప్రతినిధులు ఎలాంటి సహకారం అందకున్న తపన ఆసక్తి ఉంటే ఎంతటి విజయన్నైనా అందుకోవచ్చని ప్రమాదవశాత్తు వచ్చిన వైకల్యాన్ని ఎదురించి తన కాళ్లపై తానే నిలబడేలా అమ్మ టీ స్టాల్ ను ఏర్పాటు ఏర్పాటు చేసుకుని ప్రతిభకు వైకల్యం అటు రాదని జిల్లేపల్లి శివకృష్ణ నిరూపించుకున్నాడని 100% వైకల్యం కలిగిన జిల్లేపల్లి శివకృష్ణ లాంటి నిరుపేద వికలాంగులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, సూర్యాపేట జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జంజిరాల సుధాకర్, సంఘ మండల నాయకులు బొల్లం లింగయ్య, ఎల్లంకి నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

నాంపల్లి, డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
నల్గొండ జిల్లా నాంపల్లి మండలం భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి, సాధన చేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా




కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేల నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్ర పాటలతో చేసిన డ్యాన్సులు అలరించాయి.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ కర్నాటి




నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిరంతరం మానసిక అవగాహన కల్పించాలి

నల్లగొండ, డిసెంబర్ 22 (వార్తా వేదిక సూర్య):
విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోకుండా చదువు పట్ల ఆత్మవిశ్వాసం పెంచేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణి ముగిసిన తర్వాత అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.



గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న కొందరు విద్యార్థులు మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు బాధ కలిగిస్తున్నాయని,ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నిరంతరం మానసిక అవగాహన కల్పించాలని విద్యార్థులపై విద్యాభారం, వ్యక్తిగత సమస్యలు, కుటుంబ పరిస్థితుల కారణంగా ఒత్తిడి పెరుగుతోందని పేర్కొంటూ, వాటిని అధిగమించే విధంగా కౌన్సెలింగ్ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనుభవజ్ఞులైన కౌన్సెలర్లను అందుబాటులో ఉంచి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణం కల్పిం చాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాలయంలో రెండు నెలలకు ఒకసారి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచే అవగాహన కల్పించాలని, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు చిన్న వయసులో డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారని, వారికి చదువు పట్ల మక్కువ చూపేలా చొరవ తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ పరిధిలో



కమిషనర్లతో చైల్డ్ వెల్ఫేర్ మీటింగ్ పెట్టి పిల్లలకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ కల్పించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి
# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి

నల్లగొండ,డిసెంబర్ 22 (వార్త వేదిక సూర్య):
నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన సర్పంచులను నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. సోమవారం తిప్పర్తి మండలం లోని మామిడాల, సర్వారం, నల్గొండ మండలం లోని అన్నపర్తి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ తో కలిసి, ఆయన గ్రామపంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి స్వీకార కార్యక్రమాలకు హాజరై వారికి శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. మీ మీద ఎంతో నమ్మకంతో గ్రామాల ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించారని వారి ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ప్రతి ఇంటికి మంచి నీరు, ప్రతి స్తంభానికి లైటు, ప్రతిరోడ్డు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం చకిలం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన ఈ విజయాలను నిలబెట్టుకునే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం పనిచేయాలని, అంతా చదువుకున్న వారే సర్పంచులు అయ్యారని



గ్రామ సమస్యల పట్ల శ్రద్ధ పెట్టి పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమాలలో తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్, మందడి సైదిరెడ్డి, కాంచనపల్లి రవీందర్రావు, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, నల్గొండ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి





దేవేందర్, మారగోని గణేష్, మెరుగు గోపి, సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, కందుల లక్ష్మయ్య, శిరసవాడ సైదులు,వనపర్తి నాగేశ్వరరావు,గుర్రం వెంకటరెడ్డి, నూతనంగా ఎన్నికైన సర్పంచులు మామిడాల కొత్తపల్లి సైదులు, సర్వారం తగుళ్ల శ్రీనయ్య, అన్నపర్తి మేకల పల్లవి అరవింద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**